నిరుద్యోగుల సమస్యల పరిష్కారం రవీంద్రారెడ్డితోనే సాధ్యం

విశాలాంధ్ర - చెన్నూరు : ఉద్యోగ సమస్యలను శాసనమండలిలో వినిపించి తద్వారా నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా పోరాడాలంటే పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఓటర్లు వెన్నపూస రవీంద్రా రెడ్డిని గెలిపించుకోవాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన చెన్నూరు లోని తన చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ విద్యావంతుడు, మృదు స్వభావి వెన్నపూస రవీంద్రారెడ్డిని పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో గ్రాడ్యుయేట్ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో ప్రతి పట్టభద్రుల ఓటరు ఇంటికి వెళ్లి కరపత్రాన్ని అందించి, ఇంటిదగ్గర లేని వారికి ఫోన్ ద్వారా ఓటు వేయు విధానాన్ని వివరించి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైయస్సార్సీపి అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డికి మొదటి (1)ప్రాధాన్యతఓటు వేసి గెలిపించవలసినదిగా ఓటర్లను కోరడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేస్తున్న ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పే క్రమంలో ఈ గెలుపుతో వారికి గుణపాఠం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ రెడ్డి(చిన్న), వైసిపి యువ నాయకులు రఘురామిరెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ వారిష్, సర్పంచ్ తుంగా చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ నాగిరెడ్డి, సాదిక్అలీ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డికి మద్దతుగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా రావులకొలను, అహెూబిలం, సుంకేసుల,తెలికి, జంగంరెడ్డిపల్లి, దేవతపురం శనివారం వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిలు బలపరచిన వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రక అవసరమన్నారు. రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపొంచాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, మండల ఉప అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ నాయకులు కె.భాస్కర్ రెడ్డి బియన్ బ్రహ్మానంద రెడ్డి, మహేశ్వరరెడ్డి, వినోదకుమార్ రెడ్డి, జగదీశ్వర రెడ్డి, రవి, అనిల్ రెడ్డి, శివకోటి రెడ్డి, బాబు రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మనిషికి భద్రత ఎంతో అవసరం

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రతి మనిషికి భద్రత ఎంతో అవసరమని ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలనుసారంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత అనేది మానవునికి అత్యవసరమని బాల్య దినము నుండి మరణ దినం వరకు ప్రయాణించే మార్గంలో, చేస్తున్న పనిలో, ఉపయోగించే విజ్ఞానంలో, వినియోగించే వస్తువులలో భద్రత యొక్క ఆవశ్యకత తెలుసుకోవాలన్నారు. భద్రత ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాలుష్య రహిత వాతావరణాన్ని ఏర్పరచుకోవలసిన బాధ్యత మన అందరిమీద ఉందని తెలిపారు.. ప్రిన్సిపల్ డాక్టర్ సి యోగాంజనేయులు మాట్లాడుతూ భద్రత ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక విషయాలలో పురోగతి సాధించగలమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర విభిన్న ఉదాహరణల ద్వారా భద్రత ఆవశ్యకతను తెలియజేశారు. ఆంగ్లశాస్త్ర ఉపాధ్యా అధ్యాపకులీ అరవింద్ మాట్లాడుతూ భద్రత అనేది మన వ్యవస్థకు అత్యంత ప్రాముఖ్యమైనదన్నారు. దాని విలువను ఎరిగి నడుచుకొనట ఎంతో మంచిదని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి జాతీయ భద్రత దినమును ఏర్పాటు చేయడంలో ప్రాముఖ్యతను ఈ సంవత్సరం ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ విద్యార్థుల యొక్క పాత్రను వారికి తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు పోస్టర్స్ ద్వారా జాతీయ భద్రత దినోత్సవ విషయాలను వివరించారు. ఈ ప్రదర్శనలు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచినవన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత జాతీయ భద్రతా దినోత్సవం ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కెవికె సేవ రైతులకు చేరవేయాలి



విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : కెవికే సేవలను రైతులకు మరింత చేరువ చేయాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం తిరుపతి సంచాలకులు డాక్టర్ రమణ పేర్కొన్నారు. శనివారం నాడు స్థానిక కెవికె ఊటుకూరు నందు నిర్వహించిన శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయంగా సాంకేతికంగా ఆర్థిక పురోగతి సాధించేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఐసిఏఆర్ ప్రధాన శాస్త్రవేత్త ఏఆర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారు. కాబట్టి క్షేత్ర పరిశీలనకు వెళ్లి రైతులకు తగిన సూచనలు సలహాలు అందజేయాలన్నారు. మరో శాస్త్రవేత్త గుంటూరు లామ్ ఫామ్ ప్రధాన శాస్త్రవేత్త విశాలాక్షి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానలల్లో ఏదైనా లోపాలుంటే శాస్త్రవేత్తలకు తెలియజేసి వాటిని సరిదిద్దుకోవాలని తెలిపారు, తద్వారా రైతులుగా ఆదాయం పెరుగుతుందని రైతు, మార్కెట్,అనుసంధానం పై కృషి చేయాలని తెలిపారు. అనంతరం కేవికే శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య రైతు పొలాల్లో చేపట్టిన ప్రదర్శనలు, ప్రథమ శ్రేణి ఫలితాలను 2023 -24 సంవత్సరం చేపట్టే కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో కడప మరియు అన్నమాచార్య జిల్లాల వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు కె వి కే శాస్త్రవేత్తలు, డాక్టర్ శిల్పకళ, లావణ్య, ప్రశాంతి, మహేష్ బాబు,సాయి మహేశ్వరి,స్వామి చైతన్య, మానస, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో 258వ ఊరుసు మహెూత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం మట్లి రాజుల కోట ఆవరణలోని పరకోటలో వెలసిన హజరత్ శ్రీశ్రీశ్రీ సయ్యద్ బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో 258వ గంధం, ఊరుసు మహెూత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ముత్తవల్లి సయ్యద్ షా మగ్దూమ్ పీర్ ఖాద్రీ తెలిపారు. ప్రతి ఏటా మార్చి నెలలో పరకోటలో వెలసిన హజరత్ శ్రీశ్రీశ్రీ సయ్యద్ బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో గంధం, ఊరుసు మహెూత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు గంధమహెూత్సవం, సోమవారం ఉరుసు మహెూత్సవం నిర్వహిస్తామన్నారు. ముస్లిం సహెూదరులు హాజరై గంధం, ఉరుసు మహెూత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి కి విస్తృత ప్రచారం

టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి కి మద్దతుగా శనివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ ఆలంఖాన్ పల్లి లక్ష్మి రెడ్డి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపిస్తే మన సమస్యల పట్ల అవగాహన పరిష్కరించే కొరకు పోరాడే మంచి వ్యక్తి సీమ సమస్యల పట్ల మండలంలో పోరాడే వ్యక్తి అన్నారు. గత మూడు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో ఉద్యోగులు నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారన్నారు ఇటువంటి సమయంలో పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్దుల ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ యాదవ్, ఓబుల్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

బాలచెండ్రాయుడు సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-బద్వేల్ : వృత్తినే దైవంగా భావించి విద్యుత్‌శాఖలో అహర్నిశలు కృషి చేస్తున్న లైన్‌మెన్ బాలచెంద్రాయుడు సేవలు ప్రశంసనీయమని బద్వేల్ ఏడీఏ రవిచంద్ర, అట్లూరు ఏఈ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మైదుకూరు డివిజన్‌లోని విద్యుత్ లైన్‌మెన్లకు ఉత్తమ లైన్‌మెన్ అవార్డులుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ తరఫున ప్రతిభ కనబరిచిన నాగరాజు, పవన్‌కుమార్, వెంకటసుబ్బయ్య, సుబ్బారావు, రామచంద్రుడు, సుదర్శన్‌రెడ్డి, సుబ్బరాయుడు, చెన్నకృష్ణారెడ్డి, ఎస్.అన్వర్‌కుమార్‌బాబులకు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడీఏ రవిచంద్ర మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మైదుకూరు డివిజన్‌లో అట్లూరు, బద్వేల్, గోపవరం మండలాల్లో ఉన్న రైతులకు తమవంతు సహాయ సహకారాలు అందించడం హర్షనీయమన్నారు. అలాగే అట్లూరు గ్రామంలో పనిచేస్తున్న లైన్‌మెన్ బాలచెంద్రాయుడును ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అవార్డులు అందుకున్న లైన్‌మెన్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధికారులు తమ సేవలను గుర్తించి మెమొంటోలతో సత్కరించడం మరువలేనిదన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో వృత్తినే దైవంగా భావించే రైతులకు గృహాల వినియోగదారులకు అందుబాటులో ఉంటామని రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఏ సమస్య ఉన్నా తమకు ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు.

ఎర్రగుంట్ల - ప్రొద్దుటూరు మధ్య నాలుగు వరుసల రహదారి

రాయచోటి - చాగలమర్రి రహదారిలో అంతర్భాగం -ఎర్రగుంట్లలో రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు
రూ.1200 కోట్లతో రహదారి పనులు - 20రోజుల్లో డిజైన్ రూపకల్పన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రతిపాదిత రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారి నిర్మాణం పనులకు మోక్షం లభించింది. అప్పట్లో రాయచోటి, చక్రాయపేట, గండి, వేంపల్లి, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరు నుండి చాగలమర్రి వరకు జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు వెళ్లడం, కేంద్ర ప్రభుత్వం ఆ మేరకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం అందరికీ గుర్తు ఉండే ఉంటుంది. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అకాలమృత్యువుకు గురికావడంతో ఈ ప్రక్రియ అటకెక్కింది. తాజాగా గత ఆరు నెలల క్రితం రాయచోటి నుండి వేంపల్లి వరకు రహదారి నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. అయితే ఇక్కడ 10మీ. వెడల్పుతో రెండు వరుసల జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. ఈ మెగాప్రాజెక్టులో భాగంగా వేంపల్లి నుండి ఎర్రగుంట్ల వరకు కూడా రెండు వరుసల రహదారి మాత్రమే నిర్మితం కానుంది. ఎర్రగుంట్ల - ప్రొద్దుటూరు మధ్య మాత్రం 20మీ. వెడల్పుతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పనులకు సదరు ఇంజనీరింగ్ విభాగం అధికారులు రూపకల్పన చేస్తున్నారు. ఈ ప్రక్రియ మరో ఇరవై రోజుల్లో పూర్తి కానుందని అధికార వర్గాల సమాచారం. అయితే ప్రొద్దుటూరు నుండి చాగలమర్రి వరకు తిరిగి 10మీ. వెడల్పుతో రెండు వరుసల జాతీయ రహదారి మాత్రమే నిర్మితం కానుంది. పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలో ఈ మెగా ప్రాజెక్టులో అంతర్భాగంగా రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగనుంది. ఎర్రగుంట్ల పట్టణానికి సంబంధించి రహదారి పట్టణం వెలుపల నిర్మితం కానుంది. ప్రస్తుత బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలు వద్ద నుండి మైలవరం దక్షిణ కాలువ మీదుగా పద్మావతిపురం సమీపం నుండి కడప రోడ్డులోని జువారి రైల్వే వంతెన వెంబడి వేంపల్లి రోడ్డులోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో రహదారి కలువనుంది. పనులలో భాగంగా రైల్వే ప్రధాన ట్రాక్‌పైన, కడప రోడ్డులోని జువారి రైల్వే వంతెనపైన ఈ రెండు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మితం కానున్నాయి. మొత్తంగా భూసేకరణ, రహదారి నిర్మాణం, కట్టడాల తొలగింపుకు నష్టపరిహారం వంటి వాటికి సుమారు రూ.1200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియను మరో ఇరవై రోజుల్లో పూర్తి చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఏది ఏమైనా ఎర్రగుంట్ల ప్రాంతం మీదుగా గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డుతో పాటు రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారి కూడా పనులకు నోచుకోవడం పట్ల ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారులతో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ఇక్కడి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పలువురు గుర్తుచేస్తున్నారు. ఎర్రగుంట్ల-ప్రొద్దుటూరు వరకు నాలుగు వరుసల రహదారి నిర్మితం అయితే ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని వాహన చోదకులు అంటున్నారు. ఈ పనులకు సంబంధించి డిజైన్ రూపకల్పన ప్రక్రియ పూర్తికాగానే టెండర్లు పిలువనున్నట్లు జాతీయ రహదారికి సంబంధించిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఆ మేరకు టెండర్లు పూర్తి కాగానే యుద్ధ ప్రాతిపదికపై పనులు ప్రారంభమవుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఉద్యోగుస్తుల సమస్యలపై ఉద్యమిస్తాం

ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యోగ, కార్మిక, ఫించన్ దారుల, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 9 నుంచి ఏప్రిల్ మూడు వరకు ఏపీ జెఏసి నిర్వహిస్తున్న ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని కడప జిల్లా జేఏసీ చైర్మన్ జీవన్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం కడప నగరంలోని వైయస్సార్ ఆడిటోరియంలో కడప జిల్లా జేఏసీ చైర్మన్ జీవన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై ఉద్యమిధం మన హక్కులను మనమే కాపాడుకుందాం అనే నినాదంతో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రిటైర్డ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏపీ జెఎసి అమరావతి పక్షాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఏప్రిల్ 5న రెండో దశ ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. తమ ఉద్యమం వెనుక ఏ శక్తులు లేవని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ బాధ్యతను గుర్తుచేసే ఉద్యమని ఆయన స్పష్టం చేశారు. 11వ పిఆర్ సిలో ఎన్ని కోతలు విధించినా, ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారన్న నమ్మకంతో ఇంతకాలం ఎదురు చూశామని, కానీ కనీసం హెల్త్ కార్డులు పనిచేయకపోవడం, మెడికల్ రీయంబర్స్ మెంటు స రిగా అమలు కాకపోవడం, ఇతర పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతోనే దశలవారీ ఆందోళనలను ఏపీ జేఏసి చేపడుతోందని బొప్పరాజు చెప్పారు. జేఏసిలోని నాలుగు బృందాలు రాష్ట్రంలోని 23 జిల్లాల్లో ఉద్యోగులను ఉద్యమానికి సమాయత్తం చేసే కార్యక్రమాన్ని చేపడుతోంద్నారు. ఏప్రిల్ 3న అన్ని జిల్లా కలెక్టర్లను తమ సమస్యలపై స్పందనలో వినతి పత్రాలు అందజేస్తామని చెప్పారు. జెఏసి చేపట్టే ఆందోళనకు అధికారులు సహకరించాలని కూడా బొప్పరాజు ఉద్యోగుల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కే కృష్ణకుమార్, వైస్ చైర్మన్ పురుషోత్తం, ట్రెజరర్ కెపి రమణారెడ్డి, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రిటైర్డ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యండి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓ

విశాలాంధ్ర-సిద్దవటం : మండలం నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చెయ్యాలని సిద్దవటం ఎంపిడిఓ పులిరామ్ సింగ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన సిద్దవటం వెలుగు కార్యాలయంలో శనివారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మండలంలోని సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ప్రస్తుత వేసవిలో మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానసకు సూచించారు. భాకరాపేట నుంచి మాధవరం -1 గ్రామ పంచాయతీ వరకు ఆర్.అండ్.బి రహదారి పక్కన డ్రైనేజ్ కాలువ నిర్మాణం కోసం దాదాపు రూ.20 లక్షలు మంజూరు అయ్యాయని డ్రైనేజ్ నిర్మాణం కోసం ఆర్.అండ్.బి అధికారుల అనుమతులు పొందాల్సి వుందన్నారు. నూతన సచివాలయాలకు, ఆర్బీకి భవనాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. ఎస్.కే.ఆర్ నగర్ ఎస్సీ కాలనీకి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సదుపాయం కల్పిస్తే వినియోగదారులు గృహాలకు విద్యుత్ కనెక్షన్లను పొందుతారన్నారు. అలాగే మాధవరం -1 పంచాయతీలోని రజకులకు ధోబీ ఖానా ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని సర్పంచ్ జానకిరామయ్య తహసీల్దార్ శంకర్రావును కోరారు. తహసీల్దార్ శంకర్రావు మాట్లాడుతూ నేకనాపురం రేషన్ బియ్యం సమస్య పరిష్కారం అయ్యిందని ఈ నెల నుంచి బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అలాగే సిద్దవటంలో ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనం మరమ్మత్తులకు గురైందని వాహనాన్ని మరమ్మత్తులు చేసి ప్రజా పంపిణీ వాహనం ద్వారా ఈ నెల నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. సింగిల్విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొన్నవోలు కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలని వర్షాకాలంలో విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని విద్యుత్, విద్యాశాఖ అధికారులు పాఠశాల ఆవరణలో వున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిద్దవటం బీటు అధికారి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో అడవి జంతువులు, అటవీ సంపద దగ్ధం అవుతున్నాయన్నారు. అటవీ శాఖ సిబ్బంది ఆర్పే ప్రయత్నం చేస్తుండగా మరో వైపు నుంచి అడవికి నిప్పు పెడుతున్నారని దీంతో అటవీ ప్రాంతంలో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారన్నారు. వేసవిలో వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని శాసర్ ఫీట్లలో నింపుతున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని జంతువులు నీటి కోసం గ్రామ సమీపంలోకి వస్తున్నాయని ప్రజలను చూసి భయాందోళనకు గురై మృతి చెందుతున్నాయన్నారు. వన్య ప్రాణులకు నీటి విషయం ఖర్చుతో కూడుకుందని దాతలు ముందుకు రావాలని కోరడంతో స్పందించిన సింగిల్విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి రూ.5 వేలు ఇవ్వగా, జ్యోతి సర్పంచ్ సుబ్బమ్మ ట్రాక్టర్ ట్యాంకర్ను, మాధవరం -1 సర్పంచ్ జానకిరామయ్య రూ.5 వేలు డీజల్ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దీపం లక్ష్మీదేవి, సింగిల్విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, ఉప మండలాధ్యక్షురాలు మేరువ మల్లేశ్వరి, కో -ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, ఎంఈఓ శంకరయ్య, మాధవరం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు జయచంద్ర, మానస, ఇంచార్జి హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఏపీఓ శివశంకర్ రెడ్డి, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఎంపిటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, దేరంగుల శివయ్య, సుబ్బమ్మ, చిన్నమ్మ, సర్పంచ్, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, ఐసీడియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను పక్కదారి పట్టించడానికి విశాఖలో పెట్టుబడిదారుల సదస్సు

బిజెపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి,
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ నాయుడు

విశాలాంధ్ర-సిద్దవటం : రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖలో పెట్టుబడిదారుల సదస్సును ఏర్పాటు చేశారని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ నాయుడులు తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటంలో శనివారం బిజెపి ఎంఎల్సీ అభ్యర్థి రఘువేంద్ర ను మొదటి ప్రధాన్యత ఓటును వేసి గెలిపించాలని కరపత్రాలను పంపిణీచేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా వ్యతిరేక విధానాలను ముఖ్యంగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై వస్తున్న సమాచారము, రాజధాని అంశం, ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించలేకపోతోందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేక నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఒక రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలకు సంబంధించి సబ్సిడీ ఇవ్వలేక ఇలా అనేక విషయాలను రాష్ట్రంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. విశాఖలో పెట్టుబడిదారుల సదస్సు పేరుతో 13 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని నాలుగు సంవత్సరాల తర్వాత సభ ఏర్పాటు చేసి చెప్పడం త్వరలో విశాఖ రాజధానిగా ఉంటుందని ప్రజల మధ్య ప్రాంతాల మధ్య వైశ్యామ్యాలు సృష్టించడానికి భావోద్వేగాలను రాగల్చే కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఉద్యోగస్తులను ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు అయినటువంటి సిద్దవటం మండల అధ్యక్షులు అమర్నాథ్ శర్మ ఒంటిమిట్ట మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి రాష్ట్ర పొలిటికల్ ఫీడ్బ్యాక్ కమిటీ మెంబర్ సాయి లోకేష్ బిజెపి నాయకులు జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యాలను సాధించాలి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రభుత్వం నిర్దేశించిన వందశాతం లక్ష్యాలను సాధించా లని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని జెండామాను, యర్రగుడిపల్లె ప్రాంతాలలో నిర్వహిస్తున్న చిన్నపిల్లల టీకాల ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. టీకాలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు టీకాలు వేసిన తర్వాత పాటించాల్సిన పద్ధతులను ఆయన సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. గర్భవతుల సేవలపై ఆరాతీశారు. విధి నిర్వహణలో తప్పిదాలు జరిగే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరిం చారు. అనుకున్న లక్ష్యాలను పూర్తి చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, వైద్య సిబ్బంది మునిరెడ్డి, రెడ్డెయ్య, ప్రసాద్ సీనియర్ అసిస్టెంటు నరేష్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని అన్వర్ థియోటర్ వద్ద సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి వారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తన కుటుంబసభ్యుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. పేదలకు కడుపు నింపడం తమకెంతో ఆనందాన్ని కల్గిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయాన్ని పేదలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి, రమణ, ప్రసాద్, సుబ్రమణ్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరిదేవి ఆలయంలో వేలంపాటలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనువరాలైన జగన్మాత ఈశ్వరిదేవి ఆలయం నందు 6వ తేదిన సోమవారం మధ్యాహ్నం 3గంటలకు భక్తులు, గ్రామ ప్రజల మధ్య బహిరంగ వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహక అధికారి జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. వేలంపాటలు ప్రస్తుత మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కొబ్బరి చిప్పలు వసూలు హక్కు కొరకు 1-4-2023 నుండి 31-3-2024వరకు రూ.50వేలు డిపాజిట్ నగదు రూపంగా చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని అన్నారు. మరుగుదొడ్లు నిర్వాహకుల రుస్తుం వసూలు హక్కు కొరకు డిపాజిట్ రూ.30వేలు చెల్లించాలని, భక్తుల తలనీలాలలు వసూలు హక్కుల కొరకు రూ.25వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని అన్నారు. పాదరక్షలు భద్రపరిచేందుకు హక్కు కొరకు రూ.10వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పాత ధ్వజస్థంబం సంబంధించిన ఇత్తడి రేకు, గంటలు హక్కు కొరకు డిపాజిట్ రూ.25వేలు, పాత ధ్వజస్థంబం యొక్క దారువు హక్కు కొరకు డిపాజిట్ రూ.5వేలు వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు. భక్తులు సమర్పించిన అమ్మవారి చీరలకు వేలంపాట ద్వారా రూ.5వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని అన్నారు. దేవదాయ, ధర్మదాయ శాఖ ఉత్తర్వుల మేరకు బహిరంగ వేలంపాటను గ్రామ ప్రజలు, భక్తుల మధ్య నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బకాయిలు కాని, తగాదాలు, వాణిజ్యములు ఉన్నవారికి అవకాశం ఉండదన్నారు.

ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం శాసనసభ్యుడు పి రవి రెడ్డి ఆదేశాల మేరకే మండలంలోని నలింగాయపల్లి, అగస్తలింగాయపల్లి, కొత్తపల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి మద్దతుదారు వెన్నపూస రవీంద్రారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేయించుకున్న వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ చెన్నకేశవరెడ్డి. నారాయణరెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మర్రి సుబ్బన్న ఉప సర్పంచ్ దాసరి సురేష్ యాదవ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

హృదయం బరువెక్కుతోంది.!

భయపెడుతున్న గుండె జబ్బు -పెరుగుతున్న మానసిక ఒత్తిడి

గ్రామీణ ప్రాంతాలలోనే ఎక్కువ బాధితులు -మంచి ఆహారం, వ్యాయామం తప్పనిసరి

విశాలాంధ్ర -రాజంపేట: గుండెల్లో దడ పుడుతుంది.హృదయం ఎందుకో బరువెక్కుతోంది.అప్పటివరకు కుటుంబం సభ్యులతో సంతోషంగా గడిపిన వ్యక్తులు ఒక్కసారిగా కుప్పకూలుతున్నారు.ఉరుకుల పరుగుల జీవితం, మారిన జీవిత విధానం,ఆహారపు అలవాట్లు మార్కెట్లో చాప కింద నీరులా విస్తరిస్తున్న కల్తీ ఆహారం మనిషి గుండెపై ప్రభావాన్ని చూపుతుంది. అది చిట్టచివరికి హార్ట్ ఎటాక్ కు దారితీస్తుంది. జిల్లాలో ఎక్కడో ఒకచోట గుండెపోటుతో మృతి చెందుతున్న సంఘటనలను వింటూనే ఉన్నాం. వీరిలో అత్యధిక శాతం 35 నుంచి 45 ఏళ్లలోపు వారే కావడం విశేషం.యాంత్రికరణ జీవనంలో మనిషిపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి కారణంగా ఎక్కువగా గుండెపోటు సంభవించే అవకాశాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు.జిల్లాలో ఇటీవల మరణించిన వారిలో గ్రామీణ ప్రాంతానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఎక్కువమంది వ్యవసాయం, కూలి పని చేస్తుంటారు.అయితే వీరి శరీరక శ్రమకు తగ్గట్టుగా మంచినీరు తీసుకోకపోవడం వల్లే హార్ట్ ఎటాక్ గురవుతున్నారని వైద్యులు చెబుతున్నారు.అలుపు లేకుండా పని చేయడం ద్వారా చెమట ద్వారా లవణాలు కరిగిపోతాయని, ఈ క్రమంలో గుండె వేగం బాగా పెరుగుతుంది. కొన్నిసార్లు ఆగిపోయే ప్రమాదం ఉంది.సరిగ్గా ఇలాంటి సమయంలోనే హార్ట్ ఎటాక్ వస్తుంది. పట్టణాలకు చెందిన కొందరు ఉద్యోగులు హార్ట్ సమస్యతో బాధపడుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి.వారి వృత్తిలో భాగంగా మానసిక ఒత్తిడి పని ఒత్తిడి పెరిగి గుండె జబ్బులకు గురవుతున్నారు.

ఇవి తప్పక పాటించాలి:

వ్యవసాయ పనులు చేసేవారు తప్పకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా శరీర శ్రమకు తగ్గట్టుగా మంచినీళ్లు తీసుకోవాలంటున్నారు. తరచుగా బీపీ పరీక్షలు చేయించుకుంటూ ఆకుకూరల ఆహారం తీసుకుంటూ ఉండాలి. కొవ్వు పదార్థాలకు వీలైనంత మేరకు దూరంగా ఉండాలి.ప్రతిరోజు అరగంటసేపు వాకింగ్ లేదా వ్యాయామం చేస్తే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అలవాటును మానేసి ఆయిల్ ఫుడ్ ను తగ్గించుకోవాలంటున్నారు. ఉపకాయం, బిపి, షుగర్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎక్కువగా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఎడమ చేతి వైపు ఛాతి నొప్పి వస్తే కచ్చితంగా వైద్యులను సంప్రదించాలని వారు హెచ్చరిస్తున్నారు.

విశాలాంధ్ర
వైఎస్‌ఆర్ కడప జిల్లా



ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు.. పట్టణ పరిధిలోని పలు హోటళ్లను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పు కలిగే పరిస్థితి ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని మరోమారు హెచ్చరించారు. అలాగే పులివెందులను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఉద్యమనేపథ్య అభ్యర్థులను గెలిపించండి: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: ఈ ఏడాది మార్చి మాసంలో జరగనున్న శాసనమండలి ఎన్నికలకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ఉద్యమనేతలను గెలిపించాలని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట్ రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘ నేతగా సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 28 ఏళ్లపాటు పనిచేసి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్మెంట్లకు చెందిన అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు కొనసాగించి, ఎవరు అధికారంలో ఉన్న తటస్థంగా నిర్మాణాత్మకంగా ఉంటూనే నిర్మోహమాటంగా ఉపాధ్యాయ సమస్యలను ఎత్తి చూపగల ధైర్య శాలి కత్తి నరసింహారెడ్డి అన్నారు. సామాజిక పోరాటానికి జీవితాన్ని అంకితం చేసిన పోతుల నాగరాజును పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల కార్యదర్శి మురళి, కత్తి. బాబు తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్‌వాక్‌లో నగరపాలక కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెల్లవారుజామున కడప నగర అభివృద్ధిలో భాగంగా జరుగుచున్న రాయచోటి అండర్ బ్రిడ్జి పార్క్ నిర్మాణ పనులు, ఈఎల్ఎస్ఆర్ నిర్మాణ పనులు, పలు అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను, ప్రజల సౌకర్యార్థం కొరకు నిర్మించు జి టి ఎస్ పనులను పరిశీలించారు. మొదటగా తెల్లవారుజామున రాయచోటి అండర్ బ్రిడ్జి పార్క్ నిర్మాణ పనుల్లో భాగంగా టాయిలెట్స్ నందు శానిటరీ వైర్ ఏర్పాటు చేయాలని లైట్స్ బోలాడ్స్ మరియు వాటర్ ఫౌంటెన్ పనులను మొదలు పెట్టాలని అదేవిధంగా చిన్నారులకు ఇసుక మరియు సేఫ్టీ ప్రక్రియలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, పార్క్ నందు మొక్కలను నాటించాలని ప్రజల కొరకు గ్రానైట్ బెంచెస్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. రామరాజు పల్లి అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అవసరమగు మెటీరియల్ ముందుగా సమకూర్చుకొని పనులను వారికి కేటాయించిన సమయానికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు త్వరలో అందుబాటులోకి వచ్చేలా తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మాసాపేట రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అందులో ఎటువంటి జాప్యం ఉండరాదని నాణ్యత విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని, డ్రైన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయు విధముగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

మంత్రి రోజాను కలిసిన మఠం జడ్పీటీసీ కుమారుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందా రెడ్డి కుమారుడు ఎంఆర్‌జీఆర్ కన్‌స్ట్రక్షన్ ఎండీ ముత్యాల శ్రీనివాసుల రెడ్డి టూరిజం శాఖ మంత్రి ఆర్‌కే రోజాను విశాఖపట్నంలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్-2023 సదస్సుకు హాజరై మంత్రి రో జాతో చర్చించారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించుకున్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర-లింగాల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని వైసీపీ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. లింగాలలో శనివారం వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి మద్దతుగా పట్టభద్రుల ఓటర్లను కలుసుకుని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. ప్రభుత్వ కార్యాలయాలల్లో పనిచేసే పట్టభద్రులను వారు కలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాబురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, శివకుమార్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెఎన్‌టి యు కళాశాల ఆధ్వర్యంలో పెద్దరంగాపురంలో ఆరోగ్యం, ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార అలవాట్లు తదితర అంశాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలం టీర్స్ పిల్లలతో సంభాషించి ఆరోగ్యం భద్రత గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ ఇలాంటి అవగాహన పిల్లలకు మరింత అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరు మనిష, అధ్యాపకులు మాధవరెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ జాన్ సుందర్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-తొండూరు: తొండూరులో బీజేపీ అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా ఆ పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఆయన ప్రభుత్వ కార్యాలయాలల్లో పట్టభద్రులను కలుసుకుని రాఘవేంద్రను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కడప జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. 975 కోట్లతో ఎర్రగుంట్ల నంద్యాల రైల్వే లైను, కర్నూలు కడప జాతీయ రహదారి ఏర్పాటు చేశారన్నారు. ఇంకా అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కిసాన్ సమాన్ యోజన కింద 2,72,107 మంది రైతులకు సాయం అందించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనరు అన్నారెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నాయకులు జి రామకృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి, కే శ్రీరాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వై నవీన్ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, కె.వి. రమణారెడ్డి స్టేట్ కౌన్సిల్ నెంబర్, రామ మైసూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నారని దిశ వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని పేర్కొన్నారు. శనివారం మహిళల భద్రత -రక్షణపై అవగాహన కార్యక్రమం కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్, ప్రొటెక్షన్ విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు నేటి సమాజంలో మహిళలు వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలు ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు, బాల్య వివాహాలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు అన్నారు. ఆపదలో ఉన్నప్పుడు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలను, సంరక్షణకు, భద్రతకు ఎవరిని సంప్రదించి ముందుకు వెళ్లాల్సి ఉంటుందో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, ఎస్సై జ్యోతి, మురళీమోహన్, లక్ష్మీదేవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాధా, షర్మిల భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

బెస్తలకు అండగా ఉంటా
పాదయాత్రలో బెస్త నేతలకు లోకేష్ భరోసా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బెస్తల సంక్షేమానికి ఆర్థిక ఆసరాలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని అయితే ఒక ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ బెస్తల సాధారణ ప్రయోజనాలను సైతం గండి కొట్టారని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రానున్నదని బెస్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని బెస్త నేతలకు భరోసా ఇచ్చారు. పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో పుంగనూరులోని బెస్త నేతలు భుకంట సుందర, గిరిగి ఎరయ్య, కాంతరాజు, కుమార్, క్రిష్ణమూర్తి, దుర్గా ప్రసాద్ లు దాదాపు 200ల మందికి పైగా నారా లోకేష్ పాదయాత్రలో బెస్తలతో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాటగిరి రాంప్రసాద్ బెస్తలు ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తెచ్చారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారంపై సమావేశం ఏర్పాటు చేయాలని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్‌కు సూచించారు. ఈ సమావేశంలో లోతుగా చర్చించి పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందిస్తామని టిడిపి అధికారంలోకి రాగానే అమల్లోకి తెస్తానని భరోసా ఇచ్చారు. కాగా లోకేష్‌ను కలిసిన బెస్తలు ఆయనకు సాంప్రదాయ సిద్ధంగా టోపీ, వల, చేపను బహుకరించారు.

మేధావుల్లారా ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గాలి చంద్ర

విశాలాంధ్ర-జమ్మలమడుగు : వ్యాపారుల పాలకులు అయితే ప్రజల బిచ్చగాళ్ళు అవుతారని ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గాలి చంద్ర, ఏ ఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు అన్నారు. స్థానిక జమ్మలమడుగు పట్టణంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డిని పోతుల నాగరాజుని గెలిపించాలని పలు విద్యాసంస్థల యాజమాన్యాలను ప్రభుత్వ ఉపాధ్యాయులను కలిసి తమ మద్దతును కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో శాసనమండలిని రద్దు చేసే విధంగా వైసిపి ప్రభుత్వం చూసిందని నేడు అదే శాసనమండలిలో వారి అభ్యర్థి నిలుపుకోవడం చూస్తా ఉంటే చాలా విడ్డూరంగా ఉందన్నారు. శాసనమండలే వద్దన్నటువంటి జగన్మోహన్ రెడ్డి నేడు వారి ప్రభుత్వం తరఫున వ్యాపారస్తులను గౌరవప్రదమైనటు వంటి శాసనమండలిలో వారికి టిక్కెట్ ఇచ్చి పూర్తిగా పెద్దల సభను కూడా అవినీతి అక్రమాలకు నిలయంగా మార్చే విధంగా ఇవాళ వైసిపి ప్రభుత్వం చేస్తుంది అన్నారు. ప్రభుత్వం తమ అభ్యర్థుల గెలుపు కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తుందని డబ్బులు కూడా విచ్చలవిడిగా వెదజల్లుతున్నారని వారన్నారు. అంతే గెలుపు కోసం ఏ విధమైనటువంటి కుట్రలు పన్నుతున్నారు మేధావి వర్గం చూస్తుందన్నారు. మేధావుల్లారా ఆలోచించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నర్సింహారెడ్డిని, పోతుల నాగరాజుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని మేధావి వర్గాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జమ్మలమడుగు ఉపాధ్యక్షులు ప్రసాద్, బాల వెంకటయ్య, వి. ఓబులేసు, చంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆమోష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవంలో పాల్గొన్న పుట్టా

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: మండలంలోని మల్లెపల్లె పంచాయతీ పరిధిలోని శ్రీరామనగర్ గ్రామానికి చెందిన మల్లెపల్లె సర్పంచ్ చిలమల లక్ష్మిదేవి నారాయణ యాదవ్ అన్నకుమారుడు చిలమల వారి వివాహ మహోత్సవంకు మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై మురళీకృష్ణ, లక్ష్మి దంపతులను ఆశీర్వదించారు. వారు ఆయురారోగ్యాలతో, పిల్లా పాపలతో నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు. అనంతరం కుమారుని తండ్రి నరసింహులు, చిన్నాన్న నారాయణ యాదవ్‌తో కలిసి విందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని మల్లెపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని కోరారు. వీరి వెంట బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పూజ శివయ్య యాదవ్, మేకల రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీతాంజలి హైస్కూల్ 18వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శనివారం హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు రకరకాల ఆటపాటలతో తల్లిదండ్రులను, విద్యార్థులను, అధ్యాపకులను ఆకట్టుకునేవిధంగా నిర్వహించారని కళాశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర- కొండాపురం: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బుక్కపట్నం, ఎర్రగుడి, చామలూరు, సంకేపల్లి తదితర గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్యావంతులు, నిరుద్యోగ యువతను మోసం చేశారని అన్నారు. రాష్ట్రంను అప్పుల ఊబిలోకి నెట్టేసి అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి 20సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వ అహంకారంనకు వ్యతిరేకంగా ఓటువేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి పాఠశాలలో సైన్స్‌ఫేర్

విశాలాంధ్ర కమలాపురం : స్థానిక ప్రగతి నగర్ లోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్(ప్రైవేట్) పాఠశాలలో సైన్స్‌ఫేర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా వరుణుల అధికారి జాఫర్ సాదిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివిద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఉందని తెలిపారు అంతకుముందే విద్యార్థులు సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను(ప్రాజెక్టులను) ఆయన తిలకించారు. విద్యార్థులను పలు ప్రశ్నలను వేసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాఘవరెడ్డి ఇంచార్జ్ జోహన్స్ ఉపాధ్యాయులు శర్మ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుల్లివీడులో తనిఖీలు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జిల్లా ఎస్.పి అన్బురాజన్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లి వీడు గ్రామములో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి క్షుణ్ణంగా తనిఖీలు చేసినట్లు సి.ఐ సురేష్ రెడ్డి తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ స్థానికులకు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ ప్రశాంత వాతావరణంలో ప్రశాంత జీవనం గడపాలని సూచించారు.

స్విఫ్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని స్విఫ్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌కు చెందిన ఇన్‌స్కిల్ కార్పొరేట్ ప్రైవేటు లిమిటెడ్ అను సాఫ్ట్‌వేర్ సంస్థ వారు కళాశాలకు చెందిన బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు ఆశిష్‌కుమార్, వెంకట్‌లు వ్రిటన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, టెక్నికల్, హెచ్‌ఆర్ విభాగాలలో క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. పాల్గొన్న 150 మంది విద్యార్థులలో అన్ని విభాగాలకు చెందిన ఆరుగురిని ఎంపిక చేశారు. విద్యార్థుల నైపుణ్యత పట్ల సంస్థ ప్రతినిధులు ప్రశంసించారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ రాజోలి సాయిశరణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి.రాజగోపాల్‌రెడ్డి అన్ని విభాగాల అధిపతులుఅధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిఅభినందనలు తెలిపారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర - కమలాపురం : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం పట్టణంలోని అప్పాయపల్లిలో 7వ వార్డు, 10వ వార్డులో పట్టభద్రుల ఓటర్లకు ఈ ప్రభుత్వంలో నిరుద్యోగులను విస్మరించిన విధానాలను వివరిస్తూ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయాలని తెలిపారు. చదువుకున్న పట్టభద్రులు మేధావులని వారి మేధస్సుతో ప్రజలను మేల్కొల్పే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఓటు వేసి రాష్ట్రానికి మేలు జరిగే విధంగా ప్రతి ఒక్క పట్టబద్రుడు కృషి చేయాలని, తెలుగుదేశం నాయకులు కోరారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధిపథం వైపు పయనించాలన్న ప్రజలందరూ స్వేచ్ఛగా ప్రజలు జీవనం సాగించాలంటే తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. అప్పాయిపల్లిలో 7వ వార్డు, 10వ వార్డులలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడియేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభ్యర్థిని బలపరుస్తూ ఎమ్మెల్సీ ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఓట్ల అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ రాఘవరెడ్డి, జిల్లా తెలుగు యూత్ అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, బోయిల్ల రాముని రెడ్డి, శివ శంకర్ రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, శంకర్ యాదవ్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, కాపు ప్రచార నిజ వర్గ నాయకుడు దాది రామయ్య గుట్ట కింద అప్పాయిపల్లె చంద్రశేఖర్ రెడ్డి, మోదిన్ బి, భాగ్య లక్ష్మి,అబ్దుల్ నబీ ఐటీడీపీ నరసింహ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వండి

విశాలాంధ్ర - వేంపల్లి: పశ్చిమ రాయలసీమ నియోజక వర్గం టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని ఆయన సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి సోదరి గీతేశ్వరీలు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం వారు రామిరెడ్డిపల్లి అలవలపాడు అయ్యవారిపల్లి గ్రామాలలో పట్టభద్రుల ఓటర్లు కలుసుకొని ఆ మేరకు రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ జిల్లా రైతు అధ్యక్షుడు బాలస్వామి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి రెడ్డి కల్లూరు ఓబుల్ రెడ్డి ఓబుల్ రెడ్డి రమణారెడ్డి శ్రీనివాసరెడ్డి రామ సుబ్బారెడ్డి మరియానంద రెడ్డి భరత్ గోటూరు నాగభూషణం మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఇలియాస్ మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి మాబు షరీఫ్ పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో ఘనంగా భద్రతా దినోత్సవం

విశాలాంధ్ర - యర్రగుంట్ల : జాతీయ 52వ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) మేనేజర్ సిద్దయ్య సారథ్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమలోని ఫైర్ స్టేషన్ వద్ద నుంచి సర్వీసు భవనం వరకు తొలుత ర్యాలీ సాగింది. సీనియర్ పర్యవేక్షణ అధికారి సోమశేఖర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీని భద్రతకు సంబందించిన నినాదాలతో హోరెత్తించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భద్రతా అధికారి సంతోష్‌కుమార్ అందరితో భద్రతా శపథం చేయించారు. ఆర్టీపీపీలో ప్రతి ఏటా మార్చి 4వ తేదీన జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందని అధికారులు గుర్తు చేశారు. ఉద్యోగులు, కార్మికులు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని వారు సూచించారు. భద్రతను పాటిస్తే పన్నీరని విస్మరిస్తే కన్నీరేనని వారు గుర్తుచేశారు. కార్మికులు సేఫ్టీ పరికరాలను విధిగా ధరించి విధులకు హాజరుకావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రవికుమార్, డీఈ పి.రామకృష్ణ, ఎస్పీఎఫ్ ఆర్ఐ రమేష్, ఎడిఎఫ్ సత్యనారాయణ, కెమిస్ట్ క్రిష్ణారెడ్డి, కార్మిక నాయకులు పొన్నా శివయ్య, వెంకట్, రాముతో పాటు పలువురు ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర - చెన్నూరు : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు మండలం రామనపల్లె గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెన్నూరు మండలం క్లస్టర్ ఇంచార్జ్ తాటిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న) ఆధ్వర్యంలో రామనపల్లి హైస్కూలు, ఎంపీపీ స్కూలు, గ్రామ సచివాలయం మరియు పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓటు వేసే విధానాన్ని వివరిస్తూ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిరికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, యూనిట్ ఇంచార్జ్ కృష్ణారెడ్డి, బీసీ అధికార ప్రతినిధి సుబ్రమణ్యం, భవాని ఆచారి, మండల ఐటీడీపీ ఛాంపియన్ యామల మణికంఠ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు ఏర్పాట చేయనున్నట్లు స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తమ సేవా సమితితో పాటు కడప నెహ్రూ యువ కేంద్రలు సంయుక్తంగా నియోజకవర్గ స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు వివిధ రంగాలలో ఉన్నతస్థాయి ఎదిగిన అంశం. అలాగే డిగ్రీ స్థాయి విద్యార్థినిలకు మహిళలపై హింసను అంతంచేయడం ఎలా అన్న అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకుని మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.ఆసక్తిగల విద్యార్థినీలు ఆదివారం సాయంత్రం లోపు 9966509364 నంబరును సంప్రదించాల్సిం దిగారాజు కోరారు.

గృహసారధుల సమావేశం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో ప్రశాంత్ నగర్ సచివాలయ పరిధిలోని గృహ సారథులు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో చేట్టాల్సిన విధులు, బాధ్యతలు తదితర అంశాలను చర్చించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ జెసిఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, వైసీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, అరుణమ్మ, రాజశేఖర్, సంపత్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాలేపాడులో నాకాబందీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని మాలేపాడు గ్రామంలో శనివారం తెల్లవారుజామున కలమల్ల పోలీసులు అకస్మికంగా నాకాబంధీ చేపట్టి అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సోదాలు నిర్వహించారు. పోలీసు రికార్డులలో ఈ గ్రామం బి కేటగిరీలో ఫ్యాక్షన్ గ్రామంగా నమోదై ఉంది. ఈ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం తరచూ గ్రామంలో నాకాబంధీ నిర్వహిస్తోంది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ సోదాలు చేపట్టినట్లు కలమల్ల ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో చర్చించారు. ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచాలని కడప టిడిపి ఇన్చార్జి విఎస్ అమీర్‌బాబు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సబ్‌ట్రెజరీ ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగస్తులను కోరారు. సానుకూలంగా స్పందించిన ఉద్యోగస్తులు తప్పకుండా రాబోయేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మనీ తెలుపుతున్నారని అన్నారు. అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ ఆమూరి బాలుదాసు పరిధిలో ప్రచారం నిర్వహించారు. మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, తెలుగు యువత బిసి ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-రామాపురం : వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా రామాపురం మండలం, కాకులారం గ్రామంలో సర్వే నెంబర్ 628/2 లో 96.8 ఎకరాలు, మరియు బండపల్లి నందు సర్వే నెంబర్ 324 లో108.15 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ శనివారం ఉదయం పరిశీలించారు. రాయచోటి నియోజకవర్గంలో ఏపీఐఐసీ(ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) వారి ద్వారా వివిధ పరిశ్రమలు స్థాపించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి రాయచోటి నియోజకవర్గంలో మినిమం 500 నుంచి1000 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించాలని జిల్లా కలెక్టర్ నియోజకవర్గంలోని తహసిల్దార్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగస్వామి, రామాపురం తాహసిల్దార్ సత్యానందం, ఆర్ఐ రవికుమార్, సర్వేయర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో సకాలంలో స్పందించే వారే ప్రాణదాతలు

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: బుధవారం మద్యాహ్నా సమయంలో మదనపల్లికి చెందిన వెంకటరమణ చెందిన బొలెరో వాహనంలో నిమ్మనపల్లికి వెళుతుండగా అదే సమయంలో బురుజు వద్ద సురేందర్ రెడ్డి అనే ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో వస్తూ ప్రమాదవశాత్తు గాయపడ్డాడు.అంతట వెంకటరమణ ఎవరు చూడలేదని అతని వదిలి వెళ్ళకుండా 108 వాహనానికి కాల్ చేసినను ఆలస్యం అవుతుందని అతని వాహనములోనే ప్రధమ చికిత్స చేసి వెంటనే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి అతని ప్రాణాలు కాపాడినందుకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప గుడ్ సమ్రితాన్ అవార్డు 5000 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రహదారి భద్రతా నియమాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడైనా అనుకోకుండా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వ్యక్తులకు వెంటనే ప్రధమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తరలించేలా ప్రజలు చైతన్యవంతం కావాలని అత్యవసర ఆపద సమయాలలో ఎవరైనా ఆదుకున్న వ్యక్తులకు తప్పకుండా నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని డిఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి ఎస్సై ఫాతిమా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

శిశు సంరక్షణ తల్లి బాధ్యత: డిపిఎంవో

విశాలాంధ్ర-పీలేరు : శిశు సంరక్షణ తల్లి బాధ్యత బాల్యం ఆరోగ్యంగా గడపాలంటే బిడ్డ అనారోగ్య లక్షణాలు వెంటనే గుర్తించే నైపుణ్యం ప్రతి తల్లికి ఎంతో అవసరమని అన్నమయ్య జిల్లా డిపిఎమ్ఓ (జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి)డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శనివారం పిలేరు మండలం లోని ,రేగల్లు,తలపులు పిహెచ్‌సిల పరిధిలోని పిఆర్‌సి కాలనీ,బలిజ వీధి,బండ్ల వంక సచివాలయం,కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ తమ శిశువుకు ఆనారోగ్యం లక్షణాలపై తల్లి తరచూ ప్రత్యేక నిఘా ఉంచాలని,ప్రస్తుత పరిస్థితుల్లో జ్వరం, జలుబు,నీరసం,శ్వాసతీసుకోవడం కష్టం,వాంతి చేసుకోవడం,అసాధారణ విరేచనాలు,తల్లిపాలు,అదనపు ఆహారం తీసుకోవాలనే ధ్యాస లేకపోవడం, శరీరంపై ర్యాష్,మొదలగు అసాధారణమైన లక్షణాలు గమనిస్తూ ఉండాలని,ఏదైనా చిన్నపాటి అనారోగ్య లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స,సూచనలు,సలహాలు పొందాలని ఈ అంశములో సమీప ఆశా కార్యకర్తల సహకారం తీసుకోవాలని అర్ధగంట లోపు ముర్రుపాలు పట్టడం ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం,ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు అదనపు ఆహారము ఇవ్వడం, బిడ్డకు తల్లిపాలు ఆహారం ఇచ్చే ముందు చేతులను ఆరు పద్దతుల్లో ఇరవై నిమిషా చేతుల శుభ్రత తప్పగా పాటించాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా బిడ్డని శరీరాన్ని పూర్తిగా బట్టలతో కప్పివుంచడం చలిగాలి సోకకుండా ఉన్ని బట్టలను ధరించడం నిర్దేశించిన సమయంలో ఒక్కో టీకాకు నెల వ్యవధిలో పూర్తి టీకాలు ఇప్పించడం మొదలగు అంశాలపై తల్లులకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ ,ఆరోగ్య పర్యవేక్షకులు కుసుమ ,విజయలక్ష్మి, ఎమ్ఎల్‌హెచ్‌పి.సుజాత,అమ్మాజీ ఏఎన్ఎమ్ భార్గవి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

విశాలాంధ్ర-రామాపురం : అన్నమయ్య జిల్లా డిఎంఅండ్ హెచ్‌ఓ కొండయ్య శనివారం మండల కేంద్రమైన రామాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఓపి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య శాఖ పరిధిలోని కుమ్మర పల్లె సంచాయతీలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రంలోని వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ వినోద్ కుమార్, సిహెచ్‌ఓ ఎలైజర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ అథారిటీ చైర్మన్ న్యాయవాది చెన్న కృష్ణయ్య పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి సివిల్ జడ్జి ఫయాజ్ వినిష ఆదేశాల మేరకు శనివారం ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వివాహం చేసుకొని గొడవ అయిన వెంటనే విడాకుల వరకు వెళ్లడం మంచిది కాదన్నారు. అలాగే తెలియని వయసులో బాలికలు ఆత్మహత్యలకు పాల్పడడం మంచిది కాదన్నారు. అలాగే బాల్య వివాహాలు చేసుకున్న చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని ఆయన సూచించారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని చిన్న వయసులో వివాహాలు చేసుకుని విడిపోవడం మంచిది కాదన్నారు. మహిళలు చదివి అన్ని రంగాలలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేఖా, ఉపాధ్యాయులు సూర్యుడు నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో మైనారిటీలు అధిక సంఖ్యలో పాల్గొనాలి

విశాలాంధ్ర-పీలేరు: నేడు ఆదివారం పీలేరు లో జరగనున్న లోకేష్ పాదయాత్రలోమైనారిటీ లుఅధికసంఖ్యలోపాల్గొనాలని పీలేరు మండల టీడీపీ ఉపాధ్యక్షులు మొద్దీన్ బాషా (బుజ్జు)తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత నారాలోకేష్ పాదయాత్ర ను జయప్రదం చేయలని అన్నారు. పీలేరు మండలంలో 5వ తేదీన జరగబోవు లోకేష్ పాదయాత్ర సందర్భంగా అధిక సంఖ్యలోముస్లిం సోదరులతో పాటు అన్ని వర్గాల వారు హాజరై జయప్రదం చేయలని కోరారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

విఆర్‌ఏ బాధితులకు న్యాయం చేస్తాం:సిఐ

విశాలాంధ్ర-గాలివీడు: అక్రమ వసూళ్లకు పాల్పడిన విఆర్‌ఏ బాధితులు అధైర్యపడాల్సిన పనిలేదని సరైన ఆధారాలతో గాలివీడు పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే తగిన న్యాయం చేస్తామని లక్కిరెడ్డిపల్లి సి.ఐ వరప్రసాద్ తెలిపారు.శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సస్పెండ్ అయిన విఆర్‌ఏ కోలా రమణపై రెవెన్యూ అధికారులు,బాధితుల పిర్యాదుతో కేసునమోదు చేసి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.బాధితులు డబ్బులు ఇచ్చినట్లుగా సరైన ఆధారాలతో తమ వద్దకు వస్తే వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోరు రసవత్తం

ప్రచారంలో మునిగి తేలుతున్న అభ్యర్థులు

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైసీపీ, టిడిపి, ఎస్ టి యు, యుటిఎఫ్ -గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వ్యూహాలు

ఎన్నికల ఏర్పాట్లల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం

విశాలాంధ్ర -రాజంపేట: ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ఈసారి రసవత్తంగా జరుగుతాయంటూ ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.ఎన్నికల్లో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి,వామపక్ష యుటిఎఫ్ అభ్యర్థులు నువ్వా.. నేనా! అన్నట్లు ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు. పట్టభద్రుల ఓటర్లను చేర్పించడం దగ్గర నుంచి రెండు పార్టీలతో పాటు,యుటిఎఫ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార పార్టీ తరఫున బరిలో నిలిచిన ఎమ్మెల్సీల అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రచారంలో మునిగితేలుతున్నారు. ప్రతిపక్ష టిడిపి కూడా అదేవిధంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.ఇక యుటిఎఫ్, ఎస్ టి యు సంఘాలు కూడా గతంలో ఉన్న పట్టు సడలిపోకుండా జోరుగా ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎవరికివారు జోరుగా ప్రచార పర్వంలో మునిగితేలుతున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో అధికార పార్టీ వైసిపి, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, యుటిఎఫ్, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘాలు కూడా తన పట్టు సడలి పోకుండా చూసు కొంటోంది. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసొస్తుందని ప్రతిపక్ష పార్టీ టిడిపి భావిస్తుంటే.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తాయనే ధీమాతో వైసిపి ఉంది.యుటిఎఫ్, ఎస్‌టియు కూడా గతంలో తమకున్న బలాన్ని మరికొంత పెంచుకొని ఈసారి కూడా ఎమ్మెల్సీ ని కైవసం చేసుకోవాలని చూస్తోంది. అయితే గతం కంటే పట్టబద్రుల ఓటర్ల సంఖ్య కూడా ఈసారి పెరిగినట్లు సమాచారం. దీంతో రెండు పార్టీలు, యుటిఎఫ్ లు కూడా పట్టభద్రుల ఓటర్ల నమోదు నుంచే దృష్టి కేంద్రీకరించారు. ప్రధాన రాజకీయ పక్షాలైన టిడిపి, వైయస్సార్సీపి, అలాగే వామపక్ష మద్దతు ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి గట్టి పోటీ ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టభద్రుల ఎన్నికలను అన్ని పార్టీలు సీరియస్ గా తీసుకున్నాయని చెప్పడంలో సందేహం లేదు.ఇటువంటి తరుణంలో ప్రచారం కూడా ఉధృతంగా సాగుతోంది.

ఇది నాలుగవసారి ఎన్నిక:

ఉమ్మడి రాష్ట్రంలో శాసనమండలి పునరుద్ధరణ అనంతరం ప్రస్తుతం నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి.గత రెండు పర్యాయాలు వామపక్షాలు,అనుబంధ సంఘాల మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులు గెలిచారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అధికార పార్టీ వైసీపీ నుంచి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి నుంచి భూమి రెడ్డి రాం గోపాల్ రెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ఉపాధ్యాయ సంఘాలుగా ఉన్న ఎస్ టి యు, యుటిఎఫ్ తరఫున కత్తి నరసింహారెడ్డి, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) తరఫున పోతుల నాగరాజు బరిలో నిలిచారు. వీరి గెలుపు కోసం ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఈ ఎన్నికల్లో వైసిపి, టిడిపి, యుటిఎఫ్ అభ్యర్థుల మధ్య కోటి రసవత్తంగా ఉండనుంది.

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఓటర్లు వివరాలు:

ఈనెల 13న జరిగే పట్టపద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పురుష ఓటర్లు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు విడుదల చేసిన జాబితా ప్రకారం పట్టపద్రుల ఎన్నికలకు 44,432 మంది ఓటర్ల ఉండగా, అందులో పురుషులు 29,504 మంది మహిళలు 14,919 మంది, ఇతరులు 9 మంది ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 3,890 మంది ఓటర్లు ఉండగా,అందులో పురుషులు 2,506, మహిళలు 1,384 మంది ఉన్నట్లు సమాచారం.నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేటలో పట్ట బద్రులు 3,700 మంది, నందలూరులో 942 మంది, సుండు పల్లి 1176 మంది,వీరబల్లిలో 980 మంది ఉన్నారు. అదే విధంగా ఉపాధ్యాయ ఓట్లకు సంబంధించి రాజంపేట 420 మంది, నందలూరు75 మంది,సుండుపల్లి 55 మంది, వీరబల్లి 41 మంది ఉన్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం అన్నమయ్య జిల్లాలో పట్టభద్రులకు 50, ఉపాధ్యాయులకు 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాల సమాచారం. వీరందరూ ఈనెల 13న జరిగే ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కోనున్నారు.

చట్టం ముందు అందరూ సమానులే: సివిల్ జడ్జి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : చట్టం, న్యాయం ముందు అందరూ సమానులేనని నందలూరు సివిల్ కోర్టు జడ్జి లత పేర్కొన్నారు. శనివారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పుల్లంపేట మండల కేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో తాసిల్దారు నరసింహ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వ నుంచి న్యాయపరంగా అందే సేవల గురించి మహిళలలో చైతన్యం తీసుకువచ్చారు. ప్రతి మహిళ చట్టాల గురించి తెలుసుకున్నప్పుడే చట్టాలకు సార్ధకత ఏర్పడుతుందన్నారు. చట్టం గురించి తెలిసినప్పుడు తమను తాము సంరక్షించుకో వచ్చున్నారు. మహిళల కోసం అనేక చట్టాలు వరకట్నం నిషేధ చట్టం, గృహ హింస చట్టం ఏర్పడిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండా లన్నారు. మహిళలకు అన్యాయం జరిగితే కోర్టుల ద్వారా ఉచితంగా న్యాయం పొందవచ్చున్నారు. అంగన్ వాడి టీచర్ నంద్యాల సరోజమ్మ మాట్లాడుతూ మహిళా చట్టాలపై మహిళలకు అవగాహన లేక నష్టపోతున్నారన్నారు. పురుషులతోపాటు సమానంగా రాణించాలన్నారు.తాసిల్దారు నరసింహ కుమార్, ఎంపిడిఓ ప్రకాశం, సీఐ పుల్లయ్య, ఎస్ఐ సుబ్బారెడ్డి, న్యాయవాదులు, స్థానిక మహిళలు సదస్సులో పాల్గొన్నారు.

దారితప్పిన జింకపిల్ల అటవీ అధికారులకు అప్పగింత

విశాలాంధ్ర-గాలివీడు: దారితప్పిన జింక పిల్లను అటవీ శాఖ అధికారులకు అందజేసి నట్లు సి.ఐ వరప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం గాలివీడు పట్టణం స్థానిక శెట్టివారిపల్లెలోని చినప్పరెడ్డి మిషన్ వద్ద ఓ ఇంటిలోకి దారితప్పి వచ్చిన జింక పిల్లను స్థానికుల సమాచారంతో పోలీస్ స్టేషన్ తరలించారు.వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి జింక పిల్లను క్షేమంగా వారికి అప్పగించారు.ఈకార్యక్రమంలో ఏఎస్సై రఘురామయ్య,పోలీస్ సిబ్బంది,ఎఫ్ ఎస్ ఓ రెడ్డప్ప,ఎఫ్ బి ఓ కృష్ణప్రసాద్,సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన జడ్జి



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తిరుపతిలో జరిగిన సౌత్ జోన్ ఛాంపియన్ షిప్, కర్నూలు జిల్లాలో జరిగిన వాకో ఇండియా కిక్ బాక్సింగ్ లో హోరాహోరీగా జరిగిన పోటీలలో అత్యంత ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను శనివారం స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మాష్టర్ మౌలా ను రైల్వేకోడూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అంజని ప్రియదర్శిని అభినందించి ప్రశంసించారు.ఉప సర్పంచ్ తోట శివసాయి మ్యాట్ లను డోనేట్ చేశారన్నారు.కోర్టు టైపిస్టు భ్రమరాంబ, క్రీడాకారుల తల్లిదండ్రులు, కటికం సునీత,నాగరాజు అబినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమం రద్దు:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఈనెల 06న సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జిల్లా అధికారులందరూ ఆయా విధులలో పాల్గొనాల్సి ఉన్నందున స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి అనవసర వ్యయ ప్రయాసల కోర్చి 06న సోమవారం జిల్లా ప్రధాన కేంద్రం రాయచోటికి స్పందనలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాపు సంక్షేమ యువసేన

ప్రధాన కార్యదర్శిగా రెడ్డిప్రసాద్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గ కాపు సంక్షేమ యువసేన ప్రధాన కార్యదర్శిగా రెడ్డిప్రసాద్ ను నియమించారు. రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షులు చేగొండి హరిరామజోగయ్య ఆదేశాలమేరకు నియోజకవర్గ కాపు సంక్షేమ యువసేన ప్రధాన కార్యదర్శిగా రెడ్డిప్రసాద్ ను నియమిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా కో-ఆర్డినేటర్ యర్రంశెట్టి మస్తాన్ రాయలు తెలిపారు. అనంతరం రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి కట్టబెట్టినందుకు కాపు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిద్దాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణంలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాలరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా కోరారు. అనంతరం పట్టభద్రుల ఓటర్లను కలసి తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాలరెడ్డి గారికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో యువత పెద్ద ఎత్తున మోసపోయిందని పట్టభద్రులై కూడా ఉద్యోగాలు లేక జగన్ రెడ్డి మాయమాటలకు ఓట్లు వేసి మోసపోయామని చాలామంది నిరుద్యోగులు బాధపడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ హుస్సేన్ బూత్ ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జ్ మైనుద్దీన్ అమీర్జాన్ ఇనాం పాల్గొన్నారు

వైభవంగా వాల్తేరు వీరయ్య సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం రైల్వేకోడూరులోని శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ సినిమా థియేటర్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేర్ వీరయ్య సినిమా 50 రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శ్రీ లక్ష్మీప్యారడైజ్ సినిమా థియేటర్ దగ్గర మెగా ఫ్యాన్స్ అద్వర్యంలో 50 కెజీలు కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నామని యువకుడు ఎసిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మందల పవన్ సాయి పాత్రికేయులకు తెలిపారు.మెగా ఫ్యాన్స్ ఉరకలేసే ఉత్సాహంగా కేరింతలు కొడతూ బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మెగా ఫ్యాన్స్ సీనియర్ నాయకులు నార్జాల మురళి, యర్రమణి, వాసా బాల, ఉమ్మడి మణి, శీను, మహేష్, హరి, నవీన్, సోము, పరిటాల బాలాజీ, ఉంగరాల వాసు, పంద్రా రాంబాబు, తదితరులు సంబరాలలో పాల్గొన్నారు.

పాఠశాల స్థలం ఆక్రమించారని ఫిర్యాదు

విశాలాంధ్ర-రామసముద్రం: తమ గ్రామంలో దాతృతంగా ఇచ్చిన పాఠశాల స్థలాన్ని ఆక్రమించారని శనివారం మండలంలోని అరికెల గ్రామానికి చెందిన వేమారెడ్డి కుమారుడు చంద్రమోహన్ రెడ్డి ఎంఈఓ హేమలతకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి కుమారుడు రఘునాథరెడ్డి పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకుని శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై అరికెల ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునికి మండల విద్యాశాఖ అధికారికి మదనపల్లి డివైఈఓ కి అన్నమయ్య జిల్లా డీఈఓకి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. అధికారుల స్పందించి పాఠశాల స్థలం ఆక్రమణ కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వైకాపా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- కెవిపల్లి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కె.వి.పల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గజ్జల శీన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సతీష్ రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి జయరామ చంద్రయ్య (జయన్న) సదాశివరెడ్డి, గణపతి రెడ్డి,మల్లికార్జున, వాసయ్య, శ్రీనివాసులు, శశి కుమార్‌లు ప్రచారాలను నిర్వహించారు. మండలంలోని జిల్లెల మంద,నూతన కాలువ, మారెళ్ళ, చినేపల్లి లో సచివాలయాలు ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైకాపా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు చంద్రశేఖర్ రెడ్డి, మరియు శ్యాం ప్రసాద్ రెడ్డి లను ఆదరించి గెలిపించాలని వారు అభ్యర్థించారు.

కరాటే పోటీలు

విశాలాంధ్ర-పీలేరు: నేడు పీలేరులోని ఎస్వీఆర్ కళ్యాణమండపంలో యోధా కరాటే ఛాంపియన్షిప్ ను నిర్వహించడం జరుగుతుంది ఈ పోటీలలో పాల్గొనడానికి వివిధ రాష్ట్రాలు మరియు ప్రాంతాల నుండి కరాటే విద్యార్థులు పాల్గొంటారు.ఈ కరాటే పోటీలలో కట, కుమ్మితే, టీమ్ కట, వెపన్ కట. ఓపెన్ ఛాంపియన్షిప్ విభాగాలు ఉంటాయి ఈ కరాటే పోటీలలో పాల్గొనటానికి కరాటే విద్యార్థులు మరియు మాస్టర్లు అందరికీ ఆహ్వానం పలుకుతూ విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్న వినియోగించుకోవాలని కోరుకుంటున్నామని ఈ పోటీలలో యోధా మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఎం.ఏ. సతీష్ మరియు పీలేరు యోధా అకాడమీ మాస్టర్ ఎనామిల్ హక్, మదనపల్లికి చెందినటువంటి గ్రాండ్ మాస్టర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సమయం: ఉదయం 9 గంటలు నుండిప్రారంభం ఆయుతుందని మరిన్ని వివరాలు కొరకు 7997226077 సంప్రదించాలని కోరారు.

క్షయ వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం: డీఎంఅండ్‌హెచ్‌ఓ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : క్షయ వ్యాధిగ్రస్తులను దూరం పెట్టకుండా అందరం ఆదరించాలని అన్నమయ్య జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ కొండయ్య పేర్కొన్నారు. శనివారం దేవళంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి వ్యాధులను గుర్తించి వారికి న్యూట్రల్ ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 9 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ప్రతి నెల పోషకాలు, మందులు ఉచితంగా అందజేసేందుకు వారిని దత్తకు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రియాజ్ బేగ్, ఎంపీహెచ్వో దేవదానం, జిఎస్ఎం సుజాత, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక

నీలకంఠరావుపేట ఉరుసు ఉత్సవాలు



విశాలాంధ్ర- రామాపురం : అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధి చెందిన నీలకంఠరావు పేట ఉరుసు ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమ వుతాయని ఉరుసు కమిటీ సభ్యులు తెలిపారు. రామాపురం మండలం నీలకంఠరావు పేట సమీపంలో ఉన్న దర్గాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. జిల్లా నుంచి కాకుండా రాయలసీమ జిల్లాల నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉరుసు ఉత్సవాలకు పాల్గొంటారు. హిందూ, ముస్లింల ఐక్యతగా ఏర్పడే ఈ దర్గా మహోత్సవాలు చూసేందుకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు. ఒకే చోట ముస్లింలకు సంబంధించిన దర్గా హిందువులకు సంబంధించిన దేవాలయాలు ఉండడంతో ఈ దర్గాకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. శ్రీ సద్గురు హజరత్ దర్బార్ ఆలీషావలి రహమతుల్లా అలైబాబా జలీల్ మస్తాన్ వలిల ఉరుసు మహోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమవుతాయి. 6వ తేదీన గంధం, 7వ తేదీన జెండామెరవణి, అదే రోజు రాత్రి బెంగళూరుకు చెందిన వారు గొప్ప ఖవాలి నిర్వహించనున్నారు. 8వ తేదీన తహలీల్ మహా ప్రసాదం ఇవ్వడం జరుగుతుందని ఉరుసు కమిటీ తెలిపింది.

టిడిపి అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-నందలూరు :: ఈ నెల 13న జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయితీలోని అరవపల్లె, తోటపాళెం, పలు కాలనీలలో ప్రతి ఒక్కరి పట్టభద్రుల దగ్గరకు వెళ్ళి తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత యిచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు.తెలుగుదేశం మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పసుపులేటి ప్రవీణ్ ఆధర్యంలో ప్రచారాన్ని జోరుగా సాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి సుబ్బరాయుడు, మోడపోతుల రాము, రమేష్, గంగాధర్, పెంచలయ్య పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహరించాలి

విశాలాంధ్ర -రాజంపేట: మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ జనార్దన్ రెడ్డి కోరారు. రాజంపేట మున్సిపాలిటీలో 100 శాతం పన్నులు వసూలు చేయడం లక్ష్యంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందన్నారు. మార్చి 31వ తేదీ నాటికి పట్టణ ప్రజలు వారి ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు హరినాథ్, మధుసూదన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టిబి రహిత సమాజ స్థాపనే ప్రభుత్వ ధ్యేయం

- మెడికల్ సూపరింటెండెంటు డా. పద్మాంజలీ దేవి..

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: టిబి రహిత సమాజ స్థాపనే ప్రభుత్వ ధ్యేయం అని, క్షయ వ్యాధి గ్రస్థులు మందులతో పాటు సమతుల్యత తో కూడిన ఆహారాన్ని తీసుకొంటే టిబి వ్యాధి తొందరగా నయం అవుతుంది అని జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపర్ డినెంట్ డా. పద్మాంజలీ దేవి టిబి వ్యాధి గస్థులకు సూచించారు. శనివారం జిల్లా ఆసుపత్రి నందు నిర్ధారిత టిబి రోగులకు వారి సమ్మతితో దాతల సహకారంతో పౌష్టిక ఆహార పదార్థాల కిట్ లను మెడికల్ సూపర్ డినెంట్, ఆర్.ఎమ్.ఓ చేతుల మీదగా పేషంట్ లకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పద్మాంజలీ దేవి మాట్లాడుతు ఈ రోజు జిల్లా ఆసుపత్రి మదనపల్లి నందు దాతల సహకారంతో మందులు మింగుతున్న క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార పదార్థాలు అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా మెడికల్ సూపర్ డినెంట్, ఆర్.ఎమ్.ఓ పాత్రికేయుల తో మాట్లాడుచు దాతలు క్షయ రోగులకు సహాయ సహకారాలు అందించుటకు దాతలు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉంది అని, ఇదే స్ఫూర్తి తో పట్టణ ప్రజలు మరియు స్వచ్ఛంద సంస్థలు, ప్రవేట్ సంస్థలు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ప్రజలందరిని కోరారు. ఆర్.ఎమ్.ఓ డా.దివాకర్ మాట్లాడుతు టిబి సోకిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మందులను సక్రమంగా 6 నెలలు పాటు మింగితే నయం అవుతుంది అని క్షయ కోసం ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు మరియు మందులు అందిస్తుందని , వీరికి పోషక ఆహారం ఎంతో అవసరం అని, అంధులకు ప్రభుత్వం దాతల సహకారం కోరడం జరిగింది అని తెలిపారు.. ప్రతి ఒక్కరు తమ బాధ్యత గా ఒక్కొక్కరిన్ని 6 నెలల పాటు దత్తత తీసుకోవాలని అన్ని శాఖల ప్రధాన అధికారులకు జిల్లా కలెక్టర్ సర్ గారు సర్క్యులర్ కూడా ఇచ్చారని , దాతలు సహృదయం తో ముందుకు రావాలని కోరారు. సహాయం చేయదలచిన వారు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 777602010006158 నందు జమచేయవలెనని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు , నర్సింగ్ సూపర్ డినెంట్,హెడ్ నర్స్ లు, టిబి విభాగం మదనపల్లి సిబ్బంది దయాలన్, సిబ్బాల.ప్రభాకర్, సుశీల, వనజ కుమారి, భవ్య హెల్త్ వర్కర్ లు సునీత, తరుణ్ పాల్గొన్నారు.

ఆలయ భూముల్లో అవకతవకలకు చోటు లేదు

విశాలాంధ్ర-రామసముద్రం: ఆలయ భూముల్లో అక్రమాలు అవకతవకలకు తావు లేదని అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన రామసముద్రం మండలంలోని శ్రీ వాలీశ్వర స్వామి ఆలయ భూములను పరిశీలించారు. సాగుచేసే రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీ శ్వరస్వామికి 126 ఎకరాలు మాన్యాలు ఉన్నాయని తెలిపారు. అయితే గడచిన కొన్ని దశాబ్దాల నుండి ఎకరానికి 200 నుండి 400 వరకు మాత్రమే రైతులు కౌలు చెల్లిస్తున్నారని తెలిపారు. అయితే స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి భూములను సర్వే చేసి బహిరంగ వేలం ద్వారా రైతులకు కౌలుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆలయానికి ఆదాయం పెరుగుతుందని చెప్పారు ప్రస్తుతం కౌలు ద్వారా ఆలయానికి ఏడాదికి 70 వేల రూపాయల మాత్రమే వస్తున్నట్లు తెలిపారు. ఆలయ పూజారికి నెలకు 2000 రూపాయల మాత్రమే తెలుస్తున్నామన్నారు జిల్లాలో ఇంత వ్యయప్రయాసాల కోర్చి పూజ చేసే ఆలయం ఎక్కడా లేదన్నారు పూజారి సేవలు అభినందనీయమని కొనియాడారు. రైతులకు ఇలాంటి సందేహాలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. ఆయన వెంట ఈ ఓ రమణ ఇన్స్పెక్టర్ శశి కుమార్ సర్పంచి ఉదయ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ రెడ్డి శేఖర్ ఆలయ పూజారి లోకనాథ దీక్షితులు డాక్టర్ ప్రకాష్, వెంకటరమణ, నరసింహులు వాల్లెప్ప పాల్గొన్నారు.

బిజెబిని పల్లెల్లో కి రానివ్వం: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర-పీలేరు: షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించకుంటే బిజెబి పార్టీని మాదిగ, మాదిగ ఉపకులాల పల్లెల్లో కి రానివ్వమని రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో నే ఎస్సి వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలి మాదిగల సంగ్రామ యాత్ర 7 వ రోజు కె. వి. పల్లి మండలంలోని కొండకిందపల్లి, ములహరిజన వాడ, కె. వి. పల్లి మాదిగ పల్లి, గర్నిమిట్ట(రాళ్ళమధిగపల్లె)మీదుగా బాటవారిపల్లి మాదిగ పల్లె, సర్వోదయ నగర్, గుండ్రేవారి పల్లి క్రాస్, ఎగువ మేకల వారి పల్లి, దిగువ మేకల వారి పల్లి, నల్లమేకల వారి పల్లి, అగ్గివారి పల్లి, సరస్వతి నగర్, తువ్వపల్లి వరకు చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ గ్రామ సమావేశాల్లో యంఆర్ పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ దుడ్డు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ..షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని గుడిపాల మండలం నుండి విజయవాడ వరకు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్యంగా పాదయాత్ర కొనసాగుతోందని ఎస్సి వర్గీకరణ కు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తూనే అధికారంలోకి రాగానే ఎస్సి వర్గీకరణ చేయకుండా మోసం చేశాయని అదేవిధంగా ప్రస్తుతం కేంద్ర లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కు మద్దతు ఇస్తూనే ప్రతి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎస్సి వర్గీకరణ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందు పరిచి అధికారంలోకి వస్తే 100 రోజులలోనే వర్గీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సి వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యం చేయడం అంటే మాదిగలను, మాదిగ ఉపకులాల ను నమ్మించి, వంచించి మోసం చేయడమేనని రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించకుంటే బీజేపీ కి రాజకీయ సమాధి కట్టడానికి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

మదనపల్లి వైసీపీ వైస్ ఎంపీపీ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం కోళ్ల బైలు పంచాయతీ బాబు కాలనీలో కాపురం ఉంటున్న ఇ. దేవరాజ్ భార్య తాజ్ నందిని(35) శనివారం కుటుంబ సభ్యులతో గొడవ పడి మనస్థాపానికి గురైంది. ఇంట్లో ఉన్న వా స్మాల్ పాయిజన్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు ఆమెను కుటుంబ సభ్యుల సహాయముతో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆయనకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది. మదనపల్లి మండల వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షురాలు, కోళ్ల బైలులో వైస్ ఎంపీపీ తాజ్ నందిని35 ఆత్మహత్యాయత్నంకు పాల్పడిందన్న వార్త తెలియగానే వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా ఆసుపత్రికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో వైస్ ఎంపీపీ ఆత్మహత్యాయత్నం మదనపల్లిలో కలకలం రేపింది. ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హనీఫ్ ఆధ్వర్యంలో
పాదయాత్ర టీ షట్ ఓపెనింగ్

విశాలాంధ్ర-పీలేరు : టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర టీ షట్ కలికిలి లో ఓపెనింగ్ చేయడం జరిగింది. యువగలం పాదయాత్ర లో భాగంగా హనీఫ్ తన అనుచరులు అందరు లోకేష్ ను ఘన స్వాఘతం పాలకున్నారు. యువగళం పాదయాత్ర లో కలికిరి ప్రజలు ఇబ్బదులు తెలియ చేప్పడానికి హనీఫ్ మరి ఎక్కువగా ఖుషి చేస్తున్నారు. వైసీపీ సర్పచ్ రెడ్డీ వారి ప్రతాప్ రెడ్డీ టీడీపీ లో చేరడం మరి ఎక్కువావగా హర్షం వ్యక్తం చేసారు. ప్రతాప్ రెడ్డి ప్రజలకు అందరికి అందుబాటులో ఉన్నటి వంటి నాయకులు అటువంటి నాయకులకు వైసీపీ లో అడుగు అడుగున ఇబ్బదులు పెడుతున్నారు. వైసీపీ ని వదిలి రావడం మంచిది అని హనీఫ్ తెలిపారు.నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ సారి కచ్చితంగా యమ్ ల్ ఏ గా అందరము కలసి గెలిపిస్తామన్నారు.

శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి
ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిన్నమండెం :మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జిల్లావాండ్లపల్లె గ్రామంలో వెలిసియున్న శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో మూలవిరాట్ మూర్తిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సమీప ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 450 రూపాయలు ఉన్న సిలిండర్ ధర నేడు 1250 రూపాయలకు చేరుకున్నది బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు తిరగబడకపోతే ప్రభుత్వానికి బుద్ధి రాదని పోరాటాల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర అన్నారు. రాయచోటి సిపిఐ పార్టీ కార్యాలయం సమీపంలో శనివారం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు కాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మర్రి సుమిత్ర మాట్లాడుతూ అధికార బిజెపి ప్రభుత్వం నిరంతరం ప్రజలపై భారాలను మోపుతూ ప్రజల రక్త మాంసాలను పిలిచి విప్పి చేస్తుందని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం దగ్గర పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు పేద మధ్యతరగతి ప్రజల పై అధిక బారాలు మోపుతూ సంపన్న వర్గాలకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ చేతిలో కీలుబొమ్మగా మారిపోయారని కార్పొరేట్ కనుసన్నుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేదల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు రానున్న ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి మహిళలను సమయత్వం చేస్తామని మహిళల్లో చైతన్యపరిచి నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పే విధంగా పోరాటం సాగిస్తామన్నారు పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిత్యవసర వస్తువులు ధరలను అదుపు చేయాలని పేద మధ్యతరగతి సామాన్య ప్రజలకు మూడుపూటలా తిండినీ కరువు చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని ఆమె అన్నారు గ్యాస్ ధరల పైన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నేతృత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అందుకు ప్రజలు కలిసి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య పట్టణ నాయకురాలు అరుణ రేష్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరిచారా లేక మై మరిచారా.!

- రాజంపేట మున్సిపాలిటీకి ఎన్నికల కోడ్ వర్తించదా!
- బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

విశాలాంధ్ర-రాజంపేట: ఈ నెల 13వ తేదీన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించేందుకు ఫిబ్రవరి 9 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ మొదలు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. రాజకీయంగా ప్రభావితం చేసే అంశాలు కానీ, నాయకుల విగ్రహాలు గానీ బహిరంగంగా ప్రదర్శించకూడదన్న నియమం ఎన్నికల కొడులో ఒక భాగం. ఐతే ఈ నియమావళి రాజంపేట ఉన్నతాధికారుల దృష్టికి పోనట్లుంది కాబోలు. పట్టణ నడిబొడ్డున ఉన్న వై.యస్ రాజశేఖర్ రెడ్డి, చిట్వేలు రహదారికి వెళ్లే బైపాస్ కూడలిలోని ఎన్టీఆర్, ఆర్టీసీ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ముసుగులు వేయడం మరిచారు. అధికారులు ముసుగులు వేయడం మరిచారా.. తెలిసీ నియమావళిని ఉల్లంఘించారా అని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ గాని, మునిసిపల్ కమిషనర్ గాని విగ్రహాల పైన దృష్టి కేంద్రీకరించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిత్యం జనంతో కిటకిటలాడే ప్రధాన కూడళ్ళలోని విగ్రహాలు అధికారులకు కనిపించలేదా అని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ విగ్రహాలకు ముసుగులు వేసి వివాదాలకు చోటివ్వ కుండా పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎన్నికల కోడును ఉల్లంఘించడం దారుణం
సిపిఐ నాయకులు మహేష్

ఎన్నికల కోడును ఉల్లంఘించడం దారుణమని సిపిఐ నాయకులు మహేష్ అన్నారు. నియ మావళిని ఉల్లంఘిస్తూ రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయడానికి మొగ్గు చూపక పోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధాన కోడళ్లలోని విగ్రహాలకు ముసుగులు వేయక పోవడం పట్ల పలు అనుమానాలకు దారితీసేలా ఉందని అన్నారు.

నాటు సారా తయారి నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర- మదనపల్లి: సారా తయారు చేస్తున్న వ్యక్తిని శనివారం మదనపల్లి సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి మదనపల్లి ఎస్ఈబీ సీఐ శ్రీహరి రెడ్డి శనివారం విలేకరులకు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి మండలంలోని తుమ్మల తండాకు చెందిన ఈశ్వర్ నాయక్ 45 గత కొంతకాలంగా తుమ్మల తాండకు సమీపంలోని గుట్టల్లో పెద్ద ఎత్తున నాటి సార తయారుచేసి మదనపల్లికి తీసుకువచ్చి విక్రయించేవాడని తెలిపారు. ఈ మేరకు అందిన పక్క సమాచారంతో వెళ్లి నాటసార తయారు చేస్తున్న స్థావరంపై దాడుల నిర్వహించి బట్టీలతోపాటు 200 లీటర్ల నాటు సారాకు పనికి వచ్చే ఓటన్న ధ్వంసం చేసినట్లు తెలిపారు. అప్పటికే తయారుచేసిన 10 లీటర్ల సారా సీజ్ చేసి ఈశ్వర్ నాయక్ ని అదుపులోకి తీసుకొని స్టేషనుకు తీసుకువచ్చి, విచారణ అనంతరం కేసు నమోదుచేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు. ఈ దాడుల్లో సీఐ తో పాటు ఎస్ఐ అంజాద్బాషా సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు: తహాశీల్దార్

విశాలాంధ్ర -రాజంపేట: ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరుగుతోందని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3700 మంది పట్టభద్రులు, 420 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 13వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇప్పటికే 70 శాతం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మిగిలినవి ఆదివారంలోపు పూర్తి చేస్తామన్నారు. సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు తేడా ఉంటుందన్నారు. మన్నూరు జిల్లా పరిషత్ పాఠశాలలో, గర్ల్స్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో ఐదు మంది సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా రికార్డు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించాలని కోరారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆకాశాన్నంటిన గ్యాస్ ధరలు

విశాలాంధ్ర-చిట్వేలి : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 450 రూపాయలు ఉన్న సిలిండర్ ధర నేడు 1250 రూపాయలకు చేరుకున్నది బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు తిరగబడకపోతే ప్రభుత్వానికి బుద్ధి రాదని పోరాటాల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యురాలు చెన్నూరు కృష్ణవేణి అన్నారు. శనివారం నాడు చిట్వేలి మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో గ్యాస్ ధరలకు పెంపునకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ అధికార బిజెపి ప్రభుత్వం నిరంతరం ప్రజలపై భారాలను మోపుతూ ప్రజల రక్త మాంసాలను పిలిచి విప్పి చేస్తుందని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం దగ్గర పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి ప్రజలపై అధిక బారాలు మోపుతూ సంపన్న వర్గాలకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ చేతిలో కీలుబొమ్మగా మారిపోయారని కార్పొరేట్ కనుసన్నలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేదల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారనీ రానున్న ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి మహిళలను సమయత్వం చేస్తామని మహిళల్లో చైతన్యపరిచి నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పే విధంగా పోరాటం సాగిస్తామన్నారు పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిత్యవసర వస్తువులు ధరలను అదుపు చేయాలని పేద మధ్యతరగతి సామాన్య ప్రజలకు మూడుపూటలా తిండినీ కరువు చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని ఆమె కోరారు.

మామిడి మొక్కలను
తొలగించక పోతే దీక్షలు చేపడతాం: సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం ఎస్.ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీలకు చెందిన భూమిలో రాజకీయ నాయకులు పెత్తందారులు దౌర్జన్యంగా నాటిన మామిడి మొక్కలను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం తాహశీల్దారు బి రామమోహన్ కు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్, మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వడ్డి జయసింహ తదితరులు వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శెట్టిగుంట రెవిన్యూ పొలం సర్వే నెంబరు 1440లో 25 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేశారన్నారు.ఎస్టీ లకు చెందిన భూమిలో రాజకీయనాయకులు పెత్తందారులు దౌర్జన్యంగా నాటిన మామిడి మొక్కలను తొలగించి ఎస్టీలకు న్యాయం చేయకపోతే వారికి అందరికీ అండగా నిలబడి తాహశీల్దారు కార్యాలయం వద్ద దీక్షలు చేపడుతామని అధికారులకు వివరించారు.

ఇంకెంతకాలం ఈ దోపిడీ?

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థలలో కాంట్రాక్టు మరియు అవుటట్ సోర్సింగ్ పేరుతో లక్షలాది మంది బహుజన ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వమే శ్రమదోపిడీ చేయం దురదృష్టకరం,వారిని వెంటనే క్రమబద్ధీకరించి ప్రభుత్వ శ్రమదోపిడీ కి అడ్డుకట్ట వేయాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిబహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు దాసరి రామశేషయ్య డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రమకు సరైన ప్రతిఫలం అందించకుండా దీర్ఘకాలం వారి శ్రమదోపిడీ చేయడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ని గిరిజన గురుకులాల్లో దాదాపు రెండువేల మంది ఉపాధ్యాయులకు గత ఏడు సంవత్సరాలనుండి కేవలం పన్నెండువేల రూపాయల వేతనంతో వెట్టి చాకిరీ చేయిస్తు వారికి రావలసిన నిజ వేతనాలను అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ల పేరుతో దోపిడీ చేస్తున్నారు. ఏపీ గురుకులాల్లో ఒకరిద్దరు ఉపాధ్యాయులు తప్పా మిగిలిన వారందరినీ కాంట్రాక్టు పేరుతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలలో పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందంగా కస్తూరిభా గాంధీనే అవమాన పరిచే విధంగా అందులో పనిచేసే మహిళా ఉపాధ్యాయుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వమే వారిని నిలువుదోపిడీ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని ఇరవై ఐదు విశ్వవిద్యాలయాలలో తొంభై శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కనీస వేతనాలకు నోచుకోక ముప్పైఐదు వేల రూపాయలకే ఊడిగం చేస్తున్న తీరును మనం గమనిస్తున్నాం.తమ కనీస హక్కుల కోసం ఎలుగెత్తే గొంతుకులను కర్కశంగా నొక్కి వేస్తున్నారు.అన్ని విద్యాలయాలలో పని చేసే వారిలో తొంభైశాతం మంది బహుజనులు కావడంతో ప్రభుత్వం వారిపై శీతకన్నువేసిందన్నారు.శాసనమండలి ఎమ్మెల్సీలు వారి సమస్య లను పట్టించుకోకుండా ఇన్నాళ్ళూ సవతి తల్లి ప్రేమ చూపించారన్నారు. పాలకులకు దళిత బహుజనుల పైన మహిళల పైన ఏమాత్రం ప్రేమున్నా వారికి కనీస వేతన చట్టం అమలు చేసి వారి సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యారంగానికి సంబంధం లేని కార్పోరేట్ శక్తులు ప్రభుత్వ దోపిడీకి మరింత సహకారం అందించేందుకే మేధావుల సభకు వచ్చేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని వాళ్ళందరికీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఎంఎల్‌సిఎన్నికల లో పీడీఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు గార్లను గెలిపించాలని కోరుతూ శనివారం రాయచోటి పట్టణంలో ప్రవేట్,ప్రభుత్వ విద్యాసంస్థలలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల వెంకటేష్ మహిళా సమైక్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటరమణ సిపిఐ పట్టణ నాయకులు యాపరల్ల పుల్లయ్య మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సునీత కోశాధికారి పద్మా తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతంపై
సీఎం జగన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విశాఖ పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.విశాఖ పట్టణంలో శనివారం సీఎం జగన్ ను శ్రీకాంత్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో అనీల్ అంబానీ, ఆదానీ, దాల్మియా తదితర పారిశ్రామిక దిగ్గజాలు వేదికపైన రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని ప్రశంసించారు. ప్రభుత్వం పరిశ్రమలకు వ్యతిరేకమని ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేశారని, ఇవ్వన్నీ కూడా కేవలం వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం వాడు కున్నట్లుగా తేటతెల్ల మైందన్నారు. ప్రతి పారిశ్రామిక వేత్త దేశంలో అత్యున్నత పారిశ్రామిక వేత్తలైన అనిల్ అంబానీ, ఆదానీ, దాల్మియా, జిందాల్, భారత్ బయో టెక్,రెడ్డీస్ ల్యాబ్ ఇలాంటి పారిశ్రామిక వేత్తలు ఈ రాష్ట్రానికి అనేక అంశాలలో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న ప్రోత్సాహకాలును వారు వివరించారన్నారు. 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఎం ఓ యు లు రావడం ఈ రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలుకున్న నమ్మకం స్పష్టం అవుతోందన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం సత్తా చాటుతోందన్నారు. రాబోవు రోజులలో ఇవన్నీ అమలైతే రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.రాష్ట్రానికి పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి ,గొప్పగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయంతం కావడం హర్షణీయమన్నారు.

మదనపల్లె జిల్లా చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం

- మొదటి సంతకం జిల్లా ఏర్పాటుపై చేసి చిత్తశుద్ధి నిరుపించుకోవాలి
- మదనపల్లె జిల్లా సాధన జేఏసి....

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: శనివారం మదనపల్లె జిల్లా సాధన జేఏసి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లె జిల్లా చేస్తామని నారా లోకేష్ ప్రకటించడం హర్షనీయమని ఈ ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి, బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమాల సందర్శనం, సిపిఐ క్రిష్ణప్ప , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి జాయింట్ కో ఆర్డినేటర్ నాగుర్ వల్లి,టిడిపి నాయకులు భవానీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం మదనపల్లె జిల్లా సాధన జేఏసి చేసిన ఉద్యమాలు అందరికి గుర్తున్నాయాని, ఉద్యమానికి ఎన్ని అడ్డంకులు సృష్టించిన మదనపల్లె జిల్లా కోసం సాధన జేఏసి చేసిన పోరుబాట ఆదర్శనీయంగా నిలిచిపోయిందని వ్యాఖ్యానించారు. మదనపల్లె జిల్లా కోసం చేపట్టిన ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసిన మదనపల్లె జిల్లా సాధన జేఏసి దీటుగా ఎదుర్కొని ఉద్యమాన్ని చేపట్టిందని వివరించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పుంగనూరు నియోజకవర్గంలో మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలు కలిపి నూతన జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగిందని దీనిపై మదనపల్లె జిల్లా సాధన జేఏసి స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదట సంతకం మదనపల్లె జిల్లా ఏర్పాటుపై చేసి చిత్తశుద్ధి చాటుకుకోవాలని కోరారు. మదనపల్లి ప్రజల దశాబ్దాల ఆశ,ఆశయం ,కోరిక మా ఆత్మగౌరవ నినాదంగా ఉన్న మదనపల్లి ని జిల్లా చేయకుండా వైసీపీ మదనపల్లి చరిత్రలో దోషిగా మిగిలిపోయిందని కావున వైసీపీ ప్రభుత్వానికి మదనపల్లి ప్రజలు ఖచ్చితంగా రాబోవుకాలంలో బుద్ధి చెప్తారని తెలిపారు.

బిసిల సమావేశన్ని విజయవంతం చేద్దాం

బిసి రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి.

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర లో భాగంగా 6వ తేదీ సోమవారం వేపుల బైలు గ్రామం మదరసా దగ్గర బిసిలతో సమావేశం కానున్నారనిఈ సమావేశానికి పీలేరు నియోజకవర్గ స్థాయిలో బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు నారా లోకేష్ కు విన్నవించు కోవాలనితెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర సాధికార కమిటి బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగుదేశం హయాంలో నారా చంద్రబాబు నాయుడు బిసిలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటినీ వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందని,అన్ని రకాలుగా బిసిలు మోస పోయారనిమన సమస్య లన్నింటినీ నారా లోకేష్ దృష్టికి తీసుకోపోయే అవసరం ఉందని అన్నారు.ఈ క్రమంలో పీలేరు నియోజకవర్గ పరిధిలో మండలాలవారిగా, రంగాల వారిగా బిసి లు పాల్గొని బిసిల ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శిపురం రామ్మూర్తి కోరారు.

శ్రీదండువారమ్మ తల్లి జాతరలో
అన్నదానం ప్రారంభించిన ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం పాత రాయచోటిలో శ్రీదండువారమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి శ్రీదండువారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండ్ల సతీష్,ఉమ్మరశెట్టి సుబ్బరాయుడు,ఉమ్మరశెట్టి లక్ష్మీనారాయణ,వార్డెన్ నాగేశ్వరావు, రంగయ్య గువ్వల,చరణ్ గువ్వల, నాగేంద్ర , సుబ్బారాయుడు, సతీష్, మహేష్,నరేష్,మధు, మల్లి ఖార్జున, సాయి ప్రతాప్, కటారు శివ,మస్తాన్, జనార్దన్, రామంజులునాయుడు,బడిశెట్టి రవి,మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు

పోలీసులకు సవాలుగా కోళ్ల బైలు యువకుడి హత్య

- హత్య అనంతరం కాల్చగా శవాన్ని గుర్తుపట్టలేని పరిస్థితి
- హత్యాస్థలిలో మృతదేహానికి స్పాట్ పోస్టుమార్టం
- రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు...

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి కోళ్ల బైలు జలపాతం వద్ద సంచలనం సృష్టించిన హత్య కేసు పోలీసులకు సవాలుగా మారింది. ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురై కాల్చి వేయబడిన యువకుడు ఎవరన్నది ఇంతవరకు పోలీస్ స్టేషన్ కు బాధితులు రాలేదు. దీంతో కేసు ఛేదించడానికి పోలీసులకు తల నొప్పిగా మారి, జుట్టు పీక్కుం టున్నారు. హత్య జరిగి 15 రోజులు కావస్తున్న సమాచారాన్ని సేకరించలేకపోవడం. హత్య ఉదంతం వెలుగులోకి వచ్చినా ఛేదించడానికి సవాళ్లు ఎదురవడంతో పోలీసులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. మదనపల్లి మండలంలోని కోళ్ల బైలు జలపాతం వద్ద శుక్రవారం గుర్తుతెలియని వివకున్ని ప్రత్యర్థులు పథకం ప్రకారం దారుణంగా హత్య చేసి ఆపై పెట్రోల్ పోసి కాల్చి చంపడం పాఠకులకు విధితమే. మీడియాలో వార్త కథనాలు వరుసగా వస్తున్న హత్యకు గురింది ఎవరనేది ఇంతవరకు తెలియ రాలేదు. దీంతో పోలీసులు ఈ కేసును చేదించడానికి నాన తంటాలు పడుతున్నారు. మృతదేహానికి శనివారం డాక్టర్ల బృందంతో పోలీసులు స్పాట్ పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటన స్థలంలో లభించిన కీలక ఆధారాలతో పాటు, సెల్ఫోన్ టవర్ల లొకేషన్, గతల స్థలంలో 15 రోజులుగా ఎవరెవరు వచ్చి వెళ్లారు, ఎక్కడ నుంచి వచ్చారు, ఎందరు వచ్చారు. ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగేవి అన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా హత్యకు పాల్పడ్డ నిందితుల కోసం నాలుగు పోలీస్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

అమ్మాయిలతో వచ్చే ఆకతాయిల పనే ఇది..

కొల్లబైలు జలపాతం వద్దకు మదన పల్లి, అంగళ్లు తదితర ప్రాంతాల నుంచి రోజు పదిల సంఖ్యలో యువత ఆడపిల్లలు ఒంటరిగా వెంట తీసుకొచ్చి సాయంకాలం వరకు మద్యం తాగి చిరుతిన్లతో కాలక్షేపాలు చేసి చీకటి పడ్డాక ఇళ్లకు వెళ్లే వారిని, ఇక్కడ పాడు పనులు చేయవద్దని గ్రామస్తులు పలుమార్లు వార్నింగ్ ఇచ్చిన వారి పైనే దాడులకు తెగబడ్డ ఘటనలు కోకోల్లగా ఉన్నాయన్నారు. వారిని మందలిస్తే టౌన్ లోకి వస్తే మీ అంతు తేలుస్తామని మాకే వార్నింగ్ ఇస్తారని గ్రామస్తులు తెలిపారు. పలుమార్లు పోలీసులకు ఈ విషయాన్ని తెలియజేసిన పోలీసులు పట్టించుకోకపోవడం వలనే ఇలాంటి సంఘటనలను జరిగాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

హత్య కేసు తరహా లోనే దర్యాప్తు డిఎస్పి

హత్యకేసు తరహాలోనే దర్యాప్తు లోతుగా చేపట్టామని మదనపల్లి డిఎస్పి కేసప్ప తెలిపారు. హత్య కేసును త్వరలోనే చేదిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టాయ్ అన్నారు. టెక్నికల్ ఆధారాలతో త్వరలోనే నిందితులను పట్టుకుని అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.